రిలయన్స్ - మోడీ - రాఫేల్

అవినీతేనా అసలు రహస్యం?

ఫ్రెంచ్ అధ్యక్షుడు ఫ్రాన్సిస్ హాలెండోతో ప్రధాని మోడీ. 2015లో జరిగిన ఈ భేటీ తరువాతే మోడీ అనూహ్యంగా రాఫెల్ ఒప్పందం కుదిరినట్లు ప్రకటించారు.

రాఫెల్ ఒప్పందం ... మోడీ ప్రభుత్వ అవినీతి పరంపరలో మరో కొత్త కోణం! దేశ వ్యాప్తంగా చర్చ జరగుతున్నా, బోఫార్స్‌ను మించిన కుంభకోణమని విమర్శలు వస్తున్నా వాస్తవాలు చెప్పడానికి కేంద్ర ప్రభుత్వం ఎందుకు ససేమిరా అంటోంది? సంయుక్త పార్లమెంటరీ కమిటీ వేసి నిజాలు నిగ్గుతేల్చాలని ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్‌కు మోడీ సర్కారు నో ఎందుకు చెబుతోంది? అత్యున్నత న్యాయస్థానానికీ వెల్లడి చేయలేని రహస్యాలు ఈ ఒప్పందంలో ఏమున్నాయి? రక్షణ వ్యూహాలా... కార్పొరేట్-మోడీ అవినీతి రూపంలో బట్టబయలవుతున్న ఆశ్రిత పెట్టుబడిదారి విధానపు వికృత రూపమా? అసలు రాఫెల్ ఒప్పందం ఎలా తెరపైకి వచ్చింది... ఎవరి పాత్ర ఏమిటి?

మన దేశం 1996 లో రష్యాతో సుభోయ్ యుద్ధ విమానాల సరఫరాపై కాంట్రాక్టు కుదుర్చుకున్న తర్వాత వైమానిక బలగాన్ని పెంచుకునే దిశగా మళ్లీ ఎటువంటి ప్రయత్నమూ జరగలేదు. చాలా మేరకు పాత విమానాలే ఉన్నాయి. వెంటనే సమకూర్చుకోకపోతే కనీస బలగం కూడా లేని స్థితి వచ్చేస్తుందని ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ప్రభుత్వానికి చెప్పింది. కొరవ పూడ్చుకోవాలంటే అందుకు 126 విమానాలు (6 స్క్వాడ్రన్‌లు) అవసరం అని, ఈలోపు స్టాప్ - గ్యాప్‌గా 50 మిరాజ్ - 2000 విమానాలు వెంటనే కొనుగోలు చేయాలని ప్రతిపాదించింది. ఈ మిరాజ్ - 2000 మోడల్ విమానాలను మన వైమానిక దళం అప్పటికే వాడి చూసి సంతృప్తివ్యక్తం చేసింది. వీటిని తయారు చేసినది దస్సాల్ట్ ఏవియేషన్ అన్న ఫ్రెంచి కంపెనీ.

దీనిమీద వాజ్‌పేయి ప్రధానిగా ఉన్న కాలంలో మన ప్రభుత్వం ఆ ఫ్రెంచి కంపెనీని మిరాజ్ విమానాలకు సంబంధించి వివరాలు / ప్రతిపాదనలు కోరింది అది 2004 సంవత్సరం. అప్పటికే ఆ ఫ్రెంచి కంపెనీ మిరాజ్ మోడల్ విమానాల ఉత్పత్తి ఆపివేసింది. దానికి బదులు రాఫెల్ మోడల్ విమానాలను ఆ కంపెనీ అమ్మ జూపింది.

ఈలోపు యు.పి.ఎ ప్రభుత్వం వచ్చింది. యుద్ధ విమానాలలో టెక్నాలజీ అప్‌గ్రేడ్ అయిన ప్రతిసారీ విమానం మొత్తాన్ని మార్చివేయడం ఖర్చు, దండగ. కనుక టెక్నాలజీ అప్‌గ్రేడ్ అయిన వెంటనే దానికనుగుణంగా విమానమూ అప్‌గ్రేడ్ చేసుకునే వీలుండాలని, అందుకు వీలుకల్పించే మీడియం మల్టీరోల్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్‌ను (ఎమ్ఎమ్ఆర్‌సిఎ) కొనుగోలు చేయాలని నిర్ణయించారు.

బోఫోర్స్ ఉదంతంతో రక్షణ రంగ కొనుగోళ్లలో అవినీతి భాగోతాలపై దుమారం లేచింది. వాజ్‌పేయి ప్రభుత్వంలో 'డిఫెన్స్ ప్రొక్యూర్‌మెంట్ ప్రొసీజర్' (రక్షణరంగ అవసరాల నిమిత్తం కొనుగోళ్లు చేసేటప్పుడు పాటించవలసిన పద్ధతి) రూపొందించింది. "సాయుధ బలగాల అవసరాలకు సరిపడా సామర్థ్యం ఉండే విధంగా, ఆమోదింపబడిన మేరకు త్వరితగతిన సమకూర్చుకునే లక్ష్యంతో, బడ్జెట్‌లో కేటాయించిన నిధులను సముచితంగా వినియోగించాలన్నది ఈ డి.పి.పి ప్రకటిత లక్ష్యం. పారదర్శకంగా వ్యవహరించడం, స్వేచ్ఛాపోటీ పద్ధతిలో, నిష్పక్షపాతంగా, జవాబుదారీతనం ఉండేలా, అన్ని వివరణలూ ఇవ్వగలిగేలా ఈ లావాదేవీలు జరగాలి. అంతేగాక రక్షణ పరికరాల తయారీలో స్వావలంబన సాధించే లక్ష్యంతో ఈ లావాదేవీలు నిర్వహించబడాలి". ఇదీ డి.పి.పి నిర్దేశించినది. ఈ స్వావలంబన సాధించాలంటే ఉత్పత్తిదారుడు ఎంతోకొంత మేరకు ఆ పరికరాలకు అదనపు సామర్థ్యాన్ని మనదేశంలో తోడు చేయాల్సి ఉంటుంది. అందుకు కొంత సాంకేతిక పరిజ్ఞానాన్ని మనదేశానికి బదలాయించాల్సి ఉంటుంది. - దీనినే ఆఫ్‌సెట్ క్లాజు అంటారు.

ఈ ప్రాతిపదికన 126 విమానాల కొనుగోలుకు సంబంధించిన రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్‌ను రక్షణశాఖ 2007లో రూపొందించింది. రష్యాకు చెందిన ఆర్.ఎ.సి.మిగ్, (మిగ్- 35 తరహా) స్వీడెన్‌కు చెందిన సాబ్ (జెఎఎస్- 39 గ్రిపెన్ తరహా) ఫ్రాన్స్‌కు చెందిన దస్సాల్ట్ (రాఫెల్ తరహా). అమెరికాకు చెందిన లాక్‌హీడ్ మార్టిన్ (ఎఫ్16 తరహా) యూరోపియన్ దేశాల ఉమ్మడి కన్సోర్టియంకు చెందిన బోయింగ్, టైఫూన్ కంపెనీల నుండి ప్రతిపాదనలను ఆహ్వానించింది.

ఈ ప్రతిపాదనలు, అందులో పొందుపరిచిన నిబంధనలలో సాంకేతిక పరిజ్ఞానం బదలాయింపు, జీవితకాలం మెయింటెనెన్స్ సపోర్టు వంటివి ఉన్నాయి. సాంకేతిక పరిజ్ఞానం బదలాయింపు మన దేశీయ రక్షణ పరిశ్రమకు, ముఖ్యంగా మన ప్రభుత్వ రంగంలోని రక్షణ పరిశ్రమకు చాలా పెద్ద ప్రేరకంగా తోడ్పడుతుంది.

వచ్చిన ప్రతిపాదనలనన్నింటినీ పరిశీలించి వాటిలో యూరోఫైటర్ టైఫూన్, రాఫెల్ మోడల్స్‌ను తప్ప తక్కిన వాటిని తిరస్కరించారు. ఇది జరిగింది 2011లో ఈ రెండు కంపెనీలను తమ తుది ప్రతిపాదనలను పంపమని కోరారు. 2012లో చివరికి రాఫెల్ మోడల్‌ను ఎంపిక చేశారు. ఆ తర్వాత దస్సాల్ట్ కంపెనీతో బేరసారాలు ప్రారంభమయ్యాయి.

చర్చలు దాదాపు పూర్తయ్యాయని, అయితే బడ్జెట్ కేటాయింపులు అన్నీ ఖర్చయిపోయినందున 2014-15 ఆర్థిక సంవత్సరంలో కాంట్రాక్టు కుదుర్చుకుంటామని ఎ.కె. ఏంటోని (అప్పటి రక్షణమంత్రి) జనవరి 2014లో ప్రకటించాడు.

2014 మార్చిలో దస్సాల్ట్ కంపెనీ హిందూస్థాన్ ఎయిరోనాటిక్స్ లిమిటెడ్ (ప్రభుత్వరంగసంస్థ)తో విమానాల వర్క్ షేర్ చేసుకునే ఒప్పందం కుదుర్చుకున్నట్టు ఎన్.డి.టి.వి వార్తలు ప్రసారం చేసింది. దాని ప్రకారం 70 శాతం పని హెచ్ఎఎల్‌ది, తతిమ్మా 30 శాతం దస్సాల్ట్‌ది.

దస్సాల్ట్ సిఇవో ఎరిక్ ట్రాపియెల్, ఫ్రెంచి రక్షణ మంత్రి ఫ్లారెన్స్‌పార్లీలతో అక్టోబర్ 27, 2017న అనిల్ అంబానీ

భారతదేశంలోనే నిర్మితమయ్యే సుఖోయ్ (ఎస్.యు-30ఎం.కె.ఐ) తరహా విమానాలను వాడుకునే ప్రతిపాదనను పరిశీలిస్తున్నామని ప్రకటించాడు. వాస్తవానికి రాఫెల్ కన్నా మెరుగైన నాణ్యత ఈ సుఖోయ్ విమానాలకు ఉండేలా హెచ్ఎఎల్ వాటిని నిర్మించగలుగుతుందని కూడా తెలిపాడు.

ఐతే 2015 ఫిబ్రవరిలో దస్సాల్ట్ ప్రతినిధులు బెంగళూరులో తాము తొలుత ప్రకటించిన ధరలను ఏ మాత్రం మార్చలేదని పత్రికలకు తెలిపారు. హెచ్ఎఎల్ 70 శాతం పనిచేస్తుందని, 108 విమానాలను ఇక్కడ నిర్మించనున్నామని, అంతకుముందు 18 విమానాలను ముందస్తు పరీక్షల కోసం పంపనున్నామని తెలిపారు. తమకు హెచ్.ఎ.ఎల్‌తో పని చేయడం ఎంతో ఆనం దంగా ఉందని ఆ కంపెనీ ప్రతినిధులు 2015 మార్చి 25 న ప్రకటిం చారు. అదేరోజు గౌతమ్ అదానీకి చెందిన అదానీ డిఫెన్స్ సిస్టమ్స్ అండ్ టెక్నాలజీస్ లిమిటెడ్ అనే ఒక కంపెనీనీ అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ డిఫెన్స్ లిమిటెడ్ అనే ఇంకొక కంపెనీని రిజిస్టరు చేశారు.

ఏప్రిల్ 3న మోడీ రక్షణమంత్రి పారికర్‌ను పిలిపించుకుని రాఫెల్ ఒప్పందాన్ని రద్దు చేయాలని ఆదేశించాడని ప్రధానమంత్రి కార్యాలయం నుండి రూఢి అయిన సమాచారం వచ్చింది. దాంతో మనోహర్ పారికర్ దిగ్భ్రమకు గురైనట్టు అతనికి సన్నిహితంగా ఉండేవారు తెలిపారు.

ఏప్రిల్ 8న, ప్రధాని విదేశీ పర్యటనకు బయలుదేరేముందు రోజు (ఆ పర్యటనలో ఫ్రాన్స్ ఉంది) విదేశాంగ కార్యదర్శి పత్రికలతో మాట్లాడుతూ ఫ్రాన్స్ పర్యటన సందర్భంగా రాఫెల్ విమానాల కొనుగోలుపై ఎటువంటి ప్రకటనా వెలువడే అవకాశం లేదని స్పష్టం చేశారు.

ఏప్రిల్ 10న పారిస్‌లో ఫ్రాన్స్ అధ్యక్షుడు హోలాండే సైతం రాఫెల్ ఒప్పందం విషయంలో తొందరపడడం లేదని, భారత - ఫ్రాన్స్ భాగస్వామ్యం ఈ అమ్మకం కన్నా ఇంకా గాఢమైనదని, కనుక రాఫెల్ కొనుగోలుపై ఎటువంటి ప్రకటనా ఉండకపోవచ్చునని తెలిపాడు.

అయితే, అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తూ మోడీ, అదేరోజు మధ్యాహ్నం హోలాండేను కలిసిన తర్వాత "మాకు 36 రాఫెల్ విమానాలను (పూర్తిగా సిద్ధంగా ఉన్నవాటిని) సరఫరా చేయాలని నేను హోలాండేను కోరాను" అని ప్రకటించాడు.

అదే రోజు ఇరుదేశాల బడా వ్యాపారవేత్తలతో సమావేశం జరిగింది. అందులో పాల్గొన్న భారతీయ వ్యాపారవేత్తల లిస్టు పత్రికలకు విడుదల చేశారు. భారతీయ మీడియాకు విడుదల చేసిన లిస్టులో లేని 'రెండు పేర్లు ఫ్రెంచి మీడియాకు విడుదల చేసిన లిస్టులో చోటు చేసుకున్నాయి. ఆ పేర్లు : గౌతమ్ అదానీ, అనిల్ అంబానీ అంటే వారిద్దరూ పాల్గొంటున్న సంగతి భారతీయ మీడియాకు తెలియకుండా కావాలనే తొక్కి పట్టారన్న మాట!

ఏప్రిల్ 10న పారిస్‌లో మోడీ ప్రకటన చేసిన రెండువారాలకే రిలయన్స్ డిఫెన్స్ లిమిటెడ్ కంపెనీకి అనుబంధంగా రిలయన్స్ ఎయిర్‌స్ట్రక్చర్ లిమిటెడ్ అనే మరో కంపెనీని అనిల్ అంబానీ ప్రారంభించాడు.

మోడీ యుద్ధ విమానాల కొనుగోలు ఒప్పందం గురించిన ప్రకటన చేస్తున్న సమయంలో రక్షణమంత్రి మనోహర పారికర్ గోవాలో ఒక చేపల విక్రయకేంద్రాన్ని ప్రారంభించే సభలో ఉన్నాడు! పత్రికలతో మాట్లాడుతూ 36 విమానాల కొనుగోలు నిర్ణయం పూర్తిగా మోడీదేనని మనోహర్ పారికర్ పలు ఇంటర్వ్యూలలో తెలిపాడు.

మరో 17 నెలల తర్వాత, 2016 సెప్టెంబర్ 23న ప్రభుత్వం 36 రాఫెల్ విమానాలను రు. 59,000 కోట్ల ఖరీదుకు కొనుగోలు చేస్తూ ఒప్పందంపై సంతకాలు చేసింది.

రక్షణమంత్రి పారికర్‌కు తెలియకుండానే దస్సాల్ట్ కంపెనీతో మన ప్రభుత్వం చాటుగా బేరం సాగించిందా?

మోడీ పారిస్ పర్యటనకు 15 రోజుల ముందు దస్సాల్ట్ సిఇవో ఎరిక్ ట్రాపియర్ "95 శాతం డీల్ పూర్తయింద"ని ప్రకటించిన వీడియో ఈ తెరచాటు వ్యవహారాన్ని ధృవపరుస్తోంది. ప్రధాని పర్యటనకు రెండురోజుల ముందు విదేశాంగ కార్యదర్శి మాత్రం 126 విమానాల కొనుగోలుకై చర్చలు కొనసాగుతాయని ప్రకటించారు. ఇదేదీ పారికర్‌కు తెలియదు.

ఆ తర్వాత రాజకీయ పరిణామాల నెపంతో మనోహర్ పారికర్‌ను గోవా ముఖ్యమంత్రిగా పంపి ఆ స్థానంలోకి నిర్మలా సీతారామన్‌ను తీసుకువచ్చారు. ఆ తర్వాత రాఫెల్ వ్యవహారం మీద ఎన్నోసార్లు ప్రెస్‌మీట్‌లు పెట్టి, ప్రకటనలు చేసి మోడీ చొరవతో కుదిరిన ఒప్పందం బహుశ్రేష్టమైనదని నమ్మించడానికి బిజెపి నానా తంటాలు పడుతున్నది. కొంతమంది సైన్యాధికారుల చేత కూడా అదే విషయాన్ని చెప్పించారు.

- ఫీచర్స్ అండ్ పాలిటిక్స్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార మార్కెటింగ్ సమ్మేళనము లిమిటెడ్
55-17-2 టు 4, 5వ అంతస్తు, స్టైలిస్ కార్పొరేట్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఆటోనగర్, విజయవాడ-520 007
Email: procurement.apmarkfed@gmail.com
బహిరంగ వేలము (Open Auction)
మార్క్‌ఫెడ్ కొనుగోలు చేసి వివిధ గోదాములలో నిల్వ ఉంచిన పసుపును అమ్ముటకు తేది. 05.11.2018 ఉ॥ 11.30 గంటల నుండి ఆయా గోదాముల వద్దనే బహిరంగ వేలం నిర్వహించబడును. దరావత్తు రూ. 600/-లు శ్రీంటాలు ఒక్కింటికి చొప్పున చెల్లించి వేలంలో పాల్గొనవచ్చును. వివరములకు మార్క్‌ఫెడ్ వెబ్‌సైట్: www.apmarkfed.in మరియు ఆయా జిల్లా మేనేజర్ ఫోన్‌నం: 8978381843 & 9652076541 సంప్రదించగలరు.
సం/- మేనేజింగ్ డైరెక్టర్

మోడీ ప్రభుత్వం ఈ రోజుకి జవాబివ్వని ప్రశ్నలు



1. 36 రెడీ- టు- యూజ్ రాఫెల్ విమానాల కొనుగోలు ప్రతిపాదన ఎవరు చేశారు? మాములుగా అయితే ఎయిర్‌ఫోర్స్ నుండి ప్రతిపాదన రావాలి. తర్వాత సాయుధ దళాల హెడ్‌క్వార్టర్స్ ఆమోదించాలి. ఆ తర్వాత రక్షణ మంత్రిత్వ శాఖ దానిని కేబినెట్ ముందుపెట్టాలి.

వాస్తవానికి 126 విమానాల కొనుగోలు ఒప్పందం ఎందుకు వెనక్కుపోయిందో ఎయిర్‌ఫోర్సుకు, రక్షణశాఖా మంత్రి పారికర్‌కు తెలియనే తెలియదు.

మోడీ ప్రధాని కావొచ్చు. కాని రక్షణ మంత్రితో సంబంధం లేకుండా మోడీయే ఈ నిర్ణయం ఎలా తీసుకున్నారు ? 126 విమానాల కొనుగోలు ప్రతిపాదనను ఎలా రద్దు చేశారు? 'రక్షణ అవసరాల కొనుగోలు కమిటీ' ఏమైనట్టు? పారదర్శకత, జవాబుదారీతనం వగైరాలన్నీ ఏమైపోయాయి?

2. విమానం ధర విషయంలో తేడాలు ఎందుకున్నాయి. 126 విమానాలకు మొదట రు.90,000 కోట్లని పారికర్ తెలిపాడు. ఒక్కో విమానం రు. 650-750 కోట్లు ఉండవచ్చునని అన్నాడు. ఇప్పుడు ఒక్కో విమానం ధర రు. 1660 కోట్లకు అమాంతం ఎలా పెరిగిపోయింది?

భారత్ కోరిన ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయడానికి, విమానం మెయింటెనెన్సుకి చెల్లించవలసినది కలిపినందు వలన ధర పెరిగిందని ఇచ్చిన వివరణను చిన్నపిల్లలు కూడా విశ్వసించరు. 2007 ముసాయిదా ఒప్పందంలో వీటన్నింటినీ కలుపుకునే ధర నిర్ణయించినట్లు పేర్కొని ఉంది. 2010- 11 నాటికే విమానాన్ని పరీక్షించి భారత అవసరాలకు తగినట్లుగా ఉందని ధృవీకరించారు. ఆ తర్వాతే, 2015లో పారికర్ డీల్‌విలువ ఒక్కోదానికి రు. 650-750 కోట్ల మధ్య ఉంటుందని ప్రకటించారు.

మరి అమాంతం రు. 900 కోట్లకు పైగా ఒక్కో విమానానికి ధర ఎలా పెరిగిపోయింది?

నిజానికి రెడీ - టు- ఫ్లై కండిషన్‌లోని విమానం, భారత్ ప్రత్యేక అవరాలను కూడా తీర్చే విమానం కన్నా చవకగా ఉండాలి కదా? పైగా టెక్నాలజీ బదలాయింపుకి భారీమొత్తం వసూలు చేస్తారు. రెడీ- టు- ఫ్లై విమానాల కొనుగోలులో టెక్నాలజీ బదలాయింపూ లేదు. అందుచేత ఇంకా ధర తగ్గాలి కదా?

3. రక్షణ అవసరాలకి తక్షణమే కావాలి గనుక ఈ డీల్ కుదుర్చుకున్నారని ప్రభుత్వం వివరిస్తోంది. దాదాపు ఒప్పందం పూర్తి అయ్యే దశకు చేరుకున్న తర్వాత ఆ 126 విమానాల ఒప్పందాన్ని రద్దు చేసి కేవలం 36 విమానాలకే పరిమితం అయితే రక్షణ అవసరాలు ఎలా తీరుతాయి? ఇవి కనీసం రెండు స్క్వాడ్రన్‌లకు కూడా చాలవే?

4. దస్సాల్ట్ భారతీయ భాగస్వామి ఎవరో ప్రభుత్వానికి తెలియదని ప్రస్తుత రక్షణమంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఇది మరీ ఘోరమైన విషయం కదా! రక్షణ కొనుగోళ్ల విషయంలో భాగస్వామి ఎవరో తెలీయకుండానే ప్రభుత్వం డీల్ ఎలా కుదుర్చుకుంది?

పైగా ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు హోలాండే రిలయన్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకోవలసిందిగా భారత ప్రభుత్వమే పట్టుబట్టిందని బహిరంగంగానే ప్రకటించాడు! దాంతో దస్సాల్ట్‌కు వేరే మార్గాంతరం లేక పోయిందని ఆయన అన్నాడు.

దస్సాల్ట్ కంపెనీ ప్రకటనలో ఏప్రిల్ 2015లోనే రిలయన్స్ కంపెనీతో భాగస్వామ్యం కుదిరినట్టు ప్రకటించింది!

2015 మార్చి 31 నాటికి అనిల్ ధీరూభాయ్ అంబానీ గ్రూపు మొత్తం అప్పులు దాదాపు రు. 1,20,000 కోట్లు ఉన్నాయి. దస్సాల్ట్ సంస్థ ఈ గ్రూపుకి చెందిన రిలయన్స్ ఏవియేషన్‌లో భాగస్వామ్యాన్ని 2015 ఏప్రిల్ 24న కుదుర్చుకుంది. ఈ రిలయన్స్ ఏవియేషన్ కంపెనీ ఏర్పడి అప్పటికీ ఆరురోజులు! దస్సాల్ట్ వంటి భారీ దిగ్గజం ఇటువంటి దిక్కుమాలిన భాగస్వామిని కోరి వరించిందని నిర్మలా సీతారామన్ చెప్తున్నారు? పిచ్చివాళు సైతం నమ్మని విషయం ఇది.

5. అత్యవసరమై ఒప్పందం చేయాల్సి వచ్చిందని ప్రభుత్వం వివరణ ఇస్తుంది. అంత అత్యవసరమైతే దస్సాల్ట్‌కన్నా 20 శాతం తక్కువకే విక్రయిస్తామని ఆఫర్ ఇచ్చిన యూరో ఫైటర్ టైఫూన్ ప్రతిపాదనను ఎందుకు పరిశీలించలేనే? ఆ కంపెనీ 2016 దాకా ఇండియాలోనే మకాంవేసింది కూడా!

6. దస్సాల్ట్ హెచ్ఎఎల్‌తో భాగస్వామ్యానికి సుముఖంగా లేదని నిర్మలా సీతారామన్ ప్రకటించారు! కాని దస్సాల్ట్ ప్రతినిధులు తొలుత ప్రతిపాదన చేసినప్పుడు, 70 శాతం పని హెచ్ఎఎల్ చేయాలని కోరడమే గాక హెచ్ఎఎల్‌తో భాగస్వామ్యం పట్ల సంతృప్తిని ప్రకటించారు కదా!

7. రిలయన్స్ ఎయిరో స్ట్రక్చర్ కంపెనీ మెహసానా (గుజరాత్) అడ్రస్‌తో విమాన తయారీ లైసెన్సుకి దరఖాస్తు చేసుకుంది. అదీ మిలిటరీ విమానాల తయారీకి. కాని దానికి మహారాష్ట్రలో స్థలం ఎలా కేటాయించారు? మిలిటరీ విమానాల లైసెన్సు ఉన్న కంపెనీ పౌర విమానాల స్పేర్ పార్టులు తయారు చేయడానికి అనుమతి ఎవరిచ్చారు?

8. 126 విమానాల కొనుగోలు చర్చల సందర్భంగా సింగిల్ ఇంజన్ కల యుద్ధ విమానాలు కొనుగోలు చేయాలన్న ప్రతిపాదన వస్తే దాన్ని ఎయిర్‌ఫోర్స్ తిరస్కరించింది. కాని ఇపుడు సింగిల్ ఇంజన్ విమానాలనే కొంటున్నారు? ఇది ఏ రకంగా సరైనది?

దేశ ప్రజలందరి ముందూ ఇన్ని విషయాలపై చర్చ జరుగుతూంటే సుప్రీంకోర్టుకు మాత్రం రాఫెల్ ఒప్పందం వివరాలు వెల్లడి చేయడం సాధ్యం కాదని మోడీ ప్రభుత్వం చెప్పడం బట్టి తన అవినీతి కుంభకోణాన్ని రక్షణ రహస్యాల ముసుగులో కప్పిపుచ్చాలని మోడీ ప్రయత్నిస్తున్నట్టు స్పష్టం కావడం లేదా?

దేశభక్తులు ఇకనైనా కళ్లు తెరుస్తారా?

LAURUS Labs
Knowledge . Innovation . Excellence

Laurus Labs Limited

Regd.Office: Plot No.21, Jawaharlal Nehru Pharma City, Parawada, Visakhapatnam - 531 021, Andhra Pradesh, India.
Corporate Office: 2nd Floor, Serene Chambers, Road No. 7, Banjara Hills, Hyderabad - 500 034, Telangana, India.
Tel: +91 40 3980 4333 ; Fax: +91 40 3980 4320 ; E-mail: secretarial@lauruslabs.com; Website: www.lauruslabs.com
(CIN: L24239AP2005PLC047518)

Extract of Unaudited Consolidated Financial Results of Laurus Labs Limited for the quarter and half year ended September 30, 2018 prepared in compliance with Indian Accounting Standards.

(₹ in millions)

SL. No.	Particulars	Quarter ended			Half year ended		Year ended
		30-Sep-18	30-Jun-18	30-Sep-17	30-Sep-18	30-Sep-17	31-Mar-18
		(Unaudited)	(Unaudited)	(Unaudited)	(Unaudited)	(Unaudited)	(Audited)
1	Total revenue from operations	5,882.81	5,390.17	5,386.10	11,272.98	10,298.32	20,690.03
2	Net Profit for the period (Before tax, Exceptional and/or Extraordinary items)	217.91	226.24	696.00	444.15	1,247.74	2,374.16
3	Net Profit for the period before tax (After Exceptional and/or Extraordinary items)	217.91	226.24	696.00	444.15	1,247.74	2,374.16
4	Net Profit for the period after tax (After Exceptional and/or Extraordinary items)	162.10	165.58	487.55	327.68	876.60	1,676.10
5	Total Comprehensive Income for the period	105.38	151.83	488.46	257.21	874.54	1,676.30
6	Equity Share Capital	1,064.37	1,060.30	1,060.30	1,064.37	1,060.30	1,060.30
7	Reserves (Excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet						13,766.09
8	Earnings Per Share (of ₹ 10/- each)						
	1. Basic : ₹ *	1.53	1.56	4.61	3.09	8.29	15.83
	2. Diluted : ₹ *	1.53	1.55	4.58	3.08	8.24	15.76

* Not annualised for quarter/half year ended

Notes:

1. Additional information on Unaudited standalone financial results for the quarter and half year ended September 30, 2018

(₹ in millions)

SL. No.	Particulars	Quarter ended			Half year ended		Year ended
		30-Sep-18	30-Jun-18	30-Sep-17	30-Sep-18	30-Sep-17	31-Mar-18
		(Unaudited)	(Unaudited)	(Unaudited)	(Unaudited)	(Unaudited)	(Audited)
1	Total revenue from operations	5,746.34	5,311.01	5,334.81	11,057.35	10,189.73	20,392.88
2	Profit before tax	227.44	218.22	711.42	445.66	1,279.28	2,409.07
3	Profit after tax	176.34	159.30	504.14	335.64	908.96	1,731.39
4	Total Comprehensive Income for the period	124.01	150.15	505.88	274.16	907.75	1,731.57

2. The above is an extract of the detailed format of Quarterly/Half-yearly Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly/Half-yearly Financial Results are available on the websites of the Stock Exchanges and the Company namely www.bseindia.com, www.nseindia.com and www.lauruslabs.com
3. The Government of India introduced the Goods and Services Tax (GST) with effect from July 01, 2017. Accordingly, revenue from operations are presented net of taxes and duties, on implementation of Goods and Services Tax Act. Revenue from operations for the half year ended September 30, 2017 included Excise duty upto June 30, 2017 which is now subsumed in GST.
4. The above unaudited financial results of the Company as reviewed by the Audit Committee has been approved by the Board of Directors at its meeting held on November 01, 2018.

By order of the Board
For **Laurus Labs Limited**

Place: Hyderabad
Date : November 01, 2018

Dr. Satyanarayana Chava
Whole Time Director & Chief Executive Officer